# మట్టిలో మాణిక్యం

- ప్రతాప వెంకట సుబ్బారాయుడు

"అయ్యా."

"ఏట్రా..?"

"అదే.. నేను టీవీలో పాడాలనుకుంటున్నాను కదా.. నిన్ను కనుక్కోమన్నా కదయ్యా"


"ఛస్ నోర్మూయ్యేహే... సూడమే సంద్రి.. అక్కే చదివించొద్దంటే ఇన్నావు గాదు. ఆ గవర్నమెంట్ ఇస్కూల్లో సేయించావు.. ఇప్పుడు సూడు ఆడు కతలు పోతున్నాడు". విసుక్కున్నాడు.

"కాదయ్యా.. అక్కే అట్టా అనమాక.. ఆడు మనింట్లో పుట్టిన ఆణిముత్యమయ్యా... ఆడేదో కోరికోర్చిండి.... సేతనైతే తీర్సాలా.. సేతకాకే పోవ్వానుకుందాలా... అంతేకాని అట్ట అనుకోకయ్యా.. అంది చంద్రి.

"అసలీకి కోర్కెలు గలిగింది.."

"నేను పనిచెయ్యడానికెళ్ళే రంగమ్మగారింట్లో ఆరు రోజు టీవీ ఆళ్ళతోపాటు సూస్తున్నాడు. అందులో పిల్లలు పాడుతూ ఉంటారు..." మొగుడితో మెల్లగా సున్నాలో కొడుకుతో "అంతే కదరా" అంది.

వాడందుకు "అవునమ్మా... నాగొంతు బావుంటుందని మా స్కూల్లో ప్రార్థన నాచేత



# మట్టిలో మాణిక్యం

చెప్పేస్తారు తెలుసా".. అన్నాడు ఉత్సాహంగా...

"అవునయ్యా.. టీవీలో వచ్చే పిల్లల గొంతుకంటే మా సోరి గొంతే తియ్యగా వుంటుంది... సముద్రపుర్తి ... రంగమ్మగారు కూడా ఈడి చేత దేవుని పాటలు పాడింపు మంటారు... ఉడికెట్టినన్నా అవకాశం వచ్చేలా సెయ్యాలయ్యా."

తల్లి సపోర్ట్ చేయడంతో వాడు ఉత్సాహంగా..."నేనెట్టాగన్నా టీవీలో పాడతా.. నాయనా ఆక సాయం సెయ్యవే..." అన్నాడు.

"ఒరే నీ అయ్య ఏమన్నా డాక్టరు అనుకుంటున్నావా...? కలెక్టరు అనుకుంటున్నావా.. రిచ్చా తొక్కే ఈరిగాడు. మీ అమ్మ పదిమందిళ్లలో పాచిపని చేసే సంద్రి.. నువ్వు ఏమన్నా కాన్వెంటు సదువులు సదివే నాయాకుడా.. అల్లే.. సిన్న గవర్నమెంటు స్కూల్లో సదివే గుంటడివి.. ఒరే నీకు మరీ కలలెక్కువై పోతున్నాయిరా.."

"అయ్యా.. అట్టయితే.. మొన్నోసారి నేను స్కూల్లో ప్రార్థన పాడుతుంటే అటుగా వెళుతున్నావిడ .. నా దాదకి వచ్చి నీ గొంతు సాన బాగుందిరా.. నీకు సంగీతం నేర్పుతా... శ్రీగారేవేరా.. మీ అయ్యతో ఒకసారి రా.. అంటారిది" అన్నాడు.

"అద్దదీ సంగతి.. ఆవిడెట్టిందన్నమాట చిచ్చు.. దాంతో ఓ దిగ్గిపోతున్నావు. ఒరే నాకు తెలియక అడుగుతాను... పాడే పిల్లలు ఉన్నోళ్లలో లేరేరా?

అవుడు మనెళ్లి పాడకపోతే టీవీలు మూసేస్తారా.. వెళ్లపో, వెళ్ళి సదువుకో.. తేడాలొస్తే చెప్పు నాకు తెలిసిన మోటారు మెకానిక్ వున్నాడు... అది కాడ పడేస్తా.. ఎక్కువైపోతావుంది" కోపంగా గదిమాడు.

కిట్టిగాడు ముఖం చిన్నబుచ్చుకుని వెళ్ళి పడుకున్నాడు.

వాడిని అలా చూశాక చంద్రికి మనసంతా ఈరిగాడు మందారే కాని తిక్కతేనింటంటే మనిషిగాడు. అందుకే అప్పటికి వేళ్ళకి తిరిగిపడుకుంది.

ఈరిగాడికి నిద్రపట్టడం లేదు.. గట్టిగా తోసేసుకుని వచ్చేదేగాని.. కిట్టిగాడు అంటే వాడికి మహాప్రాణం.. వాడిని దేవుడు తమకిచ్చిన మహావరంగా భావిస్తాడు. ఆడి రూపు రేఖలు కూడా చాలా బావుంటాయి. ఇంగ్లాలో వేయాల్సిన పిందాన్ని పొరపాట్న దేవుడు సంద్రి గర్భంలో వేశాడేమోనని అనుమానం. అలా అని ఆ అభిమానాన్ని కన్పించనీయడు... గారాబం వాడి జీవితాన్ని పాడుచేస్తుందేమోనని.

అతనికి తెలుసు... ఆకలి, పగటి కలలు మనిషిని ఎలా పాతాళానికి తొక్కేస్తాయని. ఆలోచిస్తూ.. పొద్దుట్నుండి అలిసిపోయిన శరీరం కావడం వలన నిద్రలోకి జారుకున్నాడు.

.....

మరుసటి రోజు మధ్యాహ్నం చెట్టు నీడలో రిక్షాపట్టుకుని కూర్చున్న ఈరిగాడి దగ్గరకి వచ్చాడు లచ్చన్న. లచ్చన్న గుడ్డివాడు కాని వాడిన్నాళ్ళని వాళ్లు ఎలా ఉంటారో, ఎక్కడుంటారో వాడికి తెలుస్తుంది.

"ఏరా .... ఈరిగా.. కిట్టిగాడు ఏదో అడిగితే కాదన్నావంట.." అన్నాడు.

"అదిగాదు లచ్చన్నా.. ఆడు అడిగింది అట్టాంటిది ఇట్టాంటిది కాదు.. టీ.వీ. లో పాడతాడంట.. అదేమన్నా సాధ్యమయ్యేదేనా?" అన్నాడు.

"ఒరే ప్రయత్నించాలిరా.. మనకి కానిదయినా సరే.. ప్రయత్నించి సాధించాలి.. అంతేకాని చిన్న మనసుని నొప్పిస్తావురా...?"

"నాకూ.. ఆడుపాడితే చూడాలనుందనా... కాని ఎట్టా..?"

"అదీ... మనసుంటే మార్గముంటుంది. నీకు పేపర్లో వార్తలు రాసే సుధాకరం తెలుసుకదా...

## జోక్స్ కార్నర్









# మట్టిలో మాణిక్యం

ఓసారి మీ దివ్యాంగుల జీవితాల గురించి ఫోటోలతో సహా పేపర్లో వేసి.. అదిచదివాక నీకు చూపించింది నారు... నువ్వు పెట్టెలో గుండ దాచుకున్నావు, గుర్తొచ్చిందా.." అన్నారు.

"ఆ.. బాగా గుర్తుచేశావు.. అయ్యా! సాయంత్రం ఆ సార్‌ని కలుస్తా.. అని ఏమంటాడో".. లోపల అనుకుంటున్నట్లుగా బయటకి అనేశాడు.

"కలువ్.. కలువ్... తర్వాత సూర్యం ఏటన్నదో" అన్నాడు అప్పన్న.

సాయంత్రం సుధాకర్‌ని కలిశాడు ఈరన్న.

"రా.. ఈరన్నా ఏంటి సంగతి?"

"అయ్యా.." అని కాసేపు నీళ్లు నమిలి కొడుకు కోరికని నానుస్తూ నానుస్తూ చెప్పాడు.

"అలా... సరే నేను వివరాలు కనుక్కుంటాను..నాకూ రాయడానికి మంచి విషయం దొరుకుతుంది" అన్నాడు.

....

ఆరో పాపులర్ ఛానల్.

అందులో ప్రసారమయ్యే "కమ్మని స్వరం" కార్యక్రమంలో పాలుపంచుకోవడానికి పదిమంది పిల్లలు వచ్చారు. అందులో ఒకడు కిట్టిగాడు.

తొమ్మిది మంది పిల్లలు ఆడంబరంగా ముస్తాబై ... అద్భుతంగా ఉన్నారు. కిట్టిగాడు పాతబట్టల్లో సింపుల్‌గా వున్నాడు.

ఈరిగాడు, చంద్రికూడా దూరంగా ప్రేక్షకుల మధ్య కూర్చున్నారు. ఆ కార్యక్రమం పదివారాలు నడుస్తుంది. ఒక్కోవారం ఒక్కొక్కర్ని మైనస్ చేసుకుంటూ పదోవారానికి మిగిలేవాళ్లకి ఐదు లక్షలు బహుమతిగా ఓ సినీ ప్రముఖుడు చేత ఇప్పిస్తారు.

మొదటివారం ప్రారంభమయ్యింది.

అన్ని గొంతులు రాగాలాపన చేశాయి.. చివరిగా కిట్టిగాడు ఎస్.పి. బాల సుబ్రహ్మణ్యం పాడిన 'వేదంలా ఘోషించే గోదావరి' పాడాడు. అందరూ మంత్రముగ్ధులయ్యారు.

కిట్టిగాడు వాడి పేటలో హీరో అయిపోయాడు. ఈరిగాడయితే వాణ్ణి రిక్షాలో కూర్చోబెట్టుకుని ఊరంతా తిప్పేశాడు. అప్పన్న ఆనందానికి అవధి లేదు.

చంద్రి అయితే వాడికి దిష్టి తీసినట్టు తీసింది. సుధాకర్ పేపర్లో కిట్టిగాడి గురించి.. కోరిక తీర్చుకోవడానికి పట్టిన పంతుళ్ళు గురించి బాగా రాశాడు.

రెండోవారం.

వాడిగొంతు "శివరంజనీ... నవరాగిణీ..." ఆలపించింది. ఆ గొంతులోని కమ్మదనానికి జడ్జీలు చిత్తరువులైపోయారు. ప్రేక్షకుల కరతాళ ధ్వనులు మిన్ను ముట్టాయి. ప్రేక్షకుల్లో చాలామంది వాడికి ఫ్యాన్స్ అయిపోయారు.

కృషి వుంటే మనుషులు ఋషులవుతారనడానికి కిట్టిగాడు ఓ ఉదాహరణ అని పేపర్లన్నీ పొగిడేస్తున్నాయి.

దగ్గర దగ్గర వున్న ఊళ్ల వాళ్లు ఆ మురికి వాడకొచ్చి చూసి వెళుతున్నారు.

కిట్టిగాడు బాగా సాధన చేస్తున్నాడు. ఏ క్లాసునీ నిర్లక్ష్యం చేయడం లేదు. మ్యూజిక్ టీచర్స్ దగ్గరకెళ్ళి మెలకువలు... సలహాలు దీక్షగా నేర్చుకుంటున్నాడు. వాడి ఆసక్తిని గమనించి.. వాడి గొంతుని తీర్చిదిద్దుతున్నారు వాళ్ళు.

ఎనిమిది వారాలు పూర్తయ్యాయి.

ఇద్దరు మిగిలారు. అందులో కిట్టిగాడొకడు.

ప్రేక్షకుల్లో ఉత్కంఠ ఎక్కువైంది. వాడికి ఉత్తరాలు.. గ్రీటింగ్స్ పుంఖానుపుంఖాలుగా రాసాగాయి. ఆ మురికి వాడ వెలిగిపోసాగింది. ఓ టీ.వీ. కంపెనీవాళ్లు ఆ పేటలో ఓ బిగ్‌స్క్రీన్ ఏర్పాటు చేశారు. సెల్‌ఫోన్ కంపెనీ వారు వాడికో ఖరీదైన సెల్‌ఫోన్ బహూకరించారు.

రాష్ట్రం నలుమూలల్నుండే కాక.. దేశవ్యాప్తంగా.. ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న ఎసెమ్మెస్‌లు వాడిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

ఈరిగాడికీ, చంద్రికీ అదంతా కలలా వుంది. తమ గురించి కూడా పేపర్లో రాశారు. అందరూ ప్రత్యేకంగా చూస్తున్నారు. ఇది నిజంగా అదృష్ట దేవత ప్రసాదించిందేనేమో.. లేకపోతే తమకింత గౌరవం ఎలా దక్కుతుందన్నది వాళ్ళ భావన.

అనుకున్న రోజు రానే వచ్చింది.

ఇద్దరూ హేమాహేమీలు.. ఎవరు గెలుస్తారో అన్న ఆసక్తి సర్వత్రా నెలకొని వుంది.

సాక్షాత్తూ సరస్వతీదేవి కొలువైనట్టుగా వుందక్కడ. ఒకళ్ళ తర్వాత ఒకళ్ళు శ్రవణానందం కలిగిస్తున్నారు.

జడ్జీలకు తీర్పు చెప్పడం కష్టంగా ఉంది. వాళ్ళు కూడా తలో పాట చెప్పి పాడమన్నారు. వాళ్ళిద్దరూ అలవోకగా పాడేశారు.

జడ్జిమెంటే కష్టమయ్యింది. ఏం చేయాలో పాలు పోవడం లేదు. ఆ సమయంలో అక్కడ ప్రేక్షకుల్లో కూర్చున్న ఓ సంగీత విద్వాంసుడి మీద పడింది వాళ్ల కన్ను.

ఆయన్ని సాదరంగా వేదిక మీదికి ఆహ్వానించి వాళ్ళిద్దరిలో ఒకరిని ఎంపిక చేయమని కోరారు.

ఆయన క్లిష్టంగా ఉన్న ఓ రాగాన్ని ఆలపించి ...దానిని ఇద్దరినీ పాడమన్నారు. ప్రేక్షకులు టీ.వీ.లకి పూర్తిగా శ్వాసించడం మాని మరీ అతుక్కుపోయారు. మనసులో వెయ్యి దేవుళ్లకి మొక్కుకుంటున్నారు కిట్టిగాడు గెలవాలని.

కిట్టిగాడు వీణాపాణికి నమస్కరించి.. అవలీలగా.. అలవోకగా పాడేశాడు రాగాన్ని.

అందరికీ ఆశ్చర్యం.. సంగీత వాసన లేని ఓ మురికి వాడ పిల్లాడు అంత సులువుగా ఎలా గట్టెక్కాడో అర్థం కాలేదు. అయినా పాడినందుకు ఆనందం.. అంబరాన్నంటిన ఆనందం..

రెండో పిల్లాడు గొంతు సవరించుకుని పాట మొదలెట్టాడు గాని.. చివరదాకా సాగలేదు.

విజేత కిట్టిగాడు

ఐదు లక్షల విజేత కిట్టిగాడు.

పదోవారం.

వాడి గురించి జడ్జీలు ఘనంగా మాట్లాడారు. ఐదు లక్షలు బహూకరించి వాడి అమ్మానాన్నల్ని మాట్లాడమన్నారు.

ఈరిగాడు, చంద్రిల గొంతు మూగబోయింది.. ఆనంద బాష్పాలతో కళ్ళు మసక బారాయి.

ఇహ కిట్టిగాడు మాట్లాడాలి.. అప్పటిదాకా పాడినవాడు ఏం మాట్లాడతాడా అని చూస్తున్నారు అందరూ.

అందరికీ నమస్కారం!

మట్టిలో మాణిక్యాలుంటాయని అందరికీ తెలుసు. కాని మాణిక్యాలు మట్టిని చీల్చుకుని దగదగా మెరుస్తూ బయటకి రావు... వాటిని కనిపెట్టాలా.. సానపెట్టాలా అప్పుడే అవి విలువైనవి అవుతాయి.

ఈ కార్యక్రమాలకి ఎంత మంది రాగలరు? మురికి గుడిసెల్లోనూ.. మురికి వాడల్లోనూ వజ్రాలుంటాయి...కనిపెట్టండి. వాళ్ళని ప్రోత్సహించండి.

నాకు ఐదు లక్షలు వచ్చాయని అన్నారు. దానినేం చేస్తావని అడిగారు. ఇప్పుడు చెబుతున్నా.. మా అమ్మని, నాన్నని పువ్వుల్లో పెట్టి చూసుకుంటూ... అప్పన్నకి కంటాపరేషన్ చేయిస్తా. మా మురికి వాడకి రోడ్లేయించి... దీపాలు పెట్టిస్తా.

ఇదే విధంగా ఒక్కో ఇంటి నుండి ఒక్కో వజ్రాన్ని అందించే ప్రయత్నం చేస్తా.. నేను చిన్న పిల్లాడిని.. పెద్ద మనసున్నోడినే.. ఈ రోజు కోసమే నేను కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూసింది.." అని ముగించాడు.

చప్పట్లు.. చప్పట్లు.. చప్పట్ల వర్షం..

వాడేం మాట్లాడాడో ఈరిగాడు, చంద్రికి కూడా పూర్తిగా అర్థం కాలేదు.. కాని గొప్పగా మాట్లాడాడని మాత్రం తెలిసింది.

వాడిని ఆలింగనం చేసుకోవడానికి ముందుకురికారా తల్లిదండ్రీ.